# మ ని షి

## శ్రీమతి ఆర్. వసుంధరాదేవి

డాక్టర్ నీలవేణి డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్ళడానికి బయల్దేరింది. నర్సు ఆ రోజు ఆపరేషన్ చేయబడిన ఒక పేషంట్ గురించి ఏమో అడుగుతున్నది. "హలో, డాక్టర్" అంటూ లోపలికి వచ్చాడతను. ఒక్క నిముషం ఆగి "నీలవేణీ" అన్నాడు మెల్లగా.

నీలవేణి తల పైకెత్తి అతన్ని ప్రశ్నార్థకంగా చూచింది. గుర్తు పట్టింది.

"రాజశేఖరం... డాక్టర్... చాలాకాలానికి కనిపించారు... పదిహేనేళ్ళు..." ఎన్నో జ్ఞాపకాల నీడలు ఆమె ముఖంలో తారట్లాడేయి. క్షణంలో నిగ్రహించుకున్నది. "ఇప్పుడెక్కడున్నారు?" ఆమె స్వరంలో ఏ భావమూ లేదు

"తెనాలిలో. కమలా నర్సింగ్ హోమ్. ఇద్దరు అసిస్టెంట్స్‌ను పెట్టుకున్నాను... నీవు యిక్కడున్నట్లు నాకు తెలియదు వచ్చాక తెలిసింది ... నాకు చాలా సంతోషంగా వుంది .." ఏదో సంకోచం అడ్డు పెడుతున్నా ఆమె కనిపించినందుకు సంతోషం స్పష్టంగా కన్పిస్తోంది అతనిలో.

ఆమెలో తృప్తి రేఖామాత్రంగా కదిలింది అంతలోనే అసహనం రేగింది నిగ్రహించుకున్నది. 'పనిమీద వచ్చారా?" అన్నది త్రుంచేస్తున్నట్లు.

అతను చిన్నబుచ్చుకున్నాడు. "నా మిసెస్‌కు డెలివరీ టైమ్ ... సిజేరియన్ చెయ్యాల్సి వుంటుంది. బి పి., ఎడేమా కూడా వున్నై ... చాలా బాధపడుతోంది. నీవు వెంటనే వచ్చి చూడాలి... ఒకవేళ ఆపరేషన్ చెయ్యాలి... సమయానికి నీవే యిక్కడ వుండటం నా అదృష్టం .." త్వర త్వరగా అన్నాడు.

'పంతులు... ఛీ...' అనుకుంది నీలవేణి.

"నేనిక్కడున్నానని చాల సంతోషిస్తున్నారు నాడ్యూటీ టైమ్ అయిపోయింది. నేను వెళ్ళబోతున్నాను. క్వార్టర్స్‌లో డాక్టర్ సీత వుంటారు. పిలిచి చూపించండి. నేను రేపు సెలవు పెట్టాను" అన్నది.

శేఖరం బాధగా ఆశ్చర్యంగా చూశాడు. "నీలవేణీ! నీవున్నావని తెలియగానే ఎంతో సంతోషించాను. నీవేనా యిలా మాట్లాడుతున్నావు! పాత స్నేహం, అభిమానం, ప్రేమ అన్నీ మరచిపోయావా?...ఒక్కసారి జ్ఞాపకం తెచ్చుకో...ఇది అర్జంట్‌గా ఎటెండ్ అవవలసిన విషయం...గతాన్ని మరచిపో. క్షమించు. డాక్టరుగా నీ బాధ్యత మరువకు" అన్నాడు.

'గతాన్ని మరచిపో క్షమించు' కీప్ మాటలు .. వుత్త మాటలు! ప్రేమ, త్యాగం, ఆదర్శం మనిషి నిర్మించుకున్న సౌధాలు .. మాటల కోటలు... పేకమేడలు.. కాదు, మురికి గుంటలు ...మనిషి ఎక్కడున్నాడు? పందిలాగా ఆ మురికి గుంటల్లో పొర్లుతున్నాడు. ఎప్పుడు మనిషి ఈ ఆదర్శాల సౌధాల్ని కట్టడం ప్రారంభించాడో అప్పుడే జీవితం మంచీ సత్యం నుంచీ దూరం అయ్యాడు మానవత్వానికి వినాశనం ప్రారంభమైంది. సానుభూతి, అభిమానం కరువయ్యాయి స్వార్థపు నీడ పడి ఆ సౌధాలే మురికి గుంటలయ్యాయి. మనిషి మానవత్వమనే పన్నీటిని మెచ్చలేని వాడయ్యాడు.

ఒకప్పుడు తాను యీ శేఖరాన్ని మనిషి అని భ్రమించింది, ఎంత గుడ్డితనం! వయస్సు- సెక్స్— ప్రపంచాన్ని నడిపిస్తున్న అదృశ్య శక్తి - అదే తనని గుడ్డిదాన్నిగా చేసింది...అందమైన ఆకారం. ఆడవాళ్ళకంటే ఎక్కువగా అద్దంముందు కూర్చుని తలకీ మొఖానికీ ఎంతో సేవచేసేవాడు...ఆకారం వెనుక మనిషిలేడని గ్రహించలేకపోయింది. అతనంటే విపరీతమైన ఆరాధన. ప్రాక్టికల్స్‌లో అతని బాచ్‌లోనే వుండటంలో ఎంత ఆనందం! మెడికల్ కాలేజిలో చేరిన ఆర్నెల్లకే అందరి ఎదుటా 'నీలా.. నీలా' అంటూ మహా దబాయించేవాడు. ఆ చనువు తాను ఆనందంగా యిష్టంగా అతని కిచ్చింది.

'అమ్మాయ్, నీ బుట్టలో నేను పడను. మీ కులంవేరు అదీ కాకుండా లక్షరూపాల కట్నం యిచ్చే వాళ్ళనే నేను చేసుకునేది'... తాను నవ్వింది. నేనొక ఆడపిల్లని. నీవొక మగపిల్లవాడివి. నీవంటే నాకెంతోయిష్టం. ఎంతోయిష్టం...ఈ యిష్టంకంటె విలువైనది, నిజమైనది, సహజమైనది ఏముంటుంది!

తన తండ్రి తన తల్లిని కులాంతరం చేసుకున్నాడు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చారు. తాము ధనవంతులు కాదు...అయినా తృప్తి పడింది. మనుషులమధ్యన సహజమైన అనుబంధం ఎలా వుంటుందో తనకు తెలుసు...శేఖరం మాటలు తనకు అర్థంకాలేదు. నిజంగా తోచలేదు.. నాలుగేళ్ళు తనతో స్నేహంగా వున్నాడు. తన మనసులోని అనురాగం అతని ముందుంచింది కాలం ఆనందంగా కదిలింది... చివరి సంవత్సరం చదువుతున్నపుడు తల్లిదండ్రులు ఎంచిన కులమింటి పిల్లను లక్షరూపాయల కట్నంతో పెళ్ళి చేసుకున్నాడు.

అతని తప్పులేదు. ముందేచెప్పాడు. అతన్ని మనిషి అనుకోవటంలో తానే పొరపడ్డది.

నీలవేణికి కళ్ళు తెరుచుకున్నాయి. సమాజపు నిజస్వరూపం కనిపించింది. మనిషి అంతరాత్మను పోగొట్టుకుని స్వార్థపరుడైపోయాడు. ధనం గద్దెనెక్కి మిగిలివున్న మానవత్వాన్ని హరించి,

స్వార్థాన్ని మరింతగా కరుడు గట్టించింది. మనిషి చెరలా చేరిపోయాడు. ఏరీ మనుష్యులు యీ సమాజంలో? కులాలు. మతాలు. ప్రేమలూ, త్యాగాలు, ఆదర్శాలు యివన్నీ వున్నై. మనిషి లేడు. వీటిని డబ్బు ఆడిస్తున్నది. డబ్బు పుట్టుకొచ్చి మానవత్వం మంటిం మకు పోయింది!

'మరచిపో, క్షమించు' మాటలు. 'ప్రేమించాను' మాట. 'నీకోసం నా జీవితం త్యాగంచేస్తాను' మాటలు. అన్నీ మాటలు. వాటి వెనుక వుండవలసిన జీవం, సత్యం యెప్పుడో పోయాయి. ఇప్పుడు తాను 'క్షమిస్తాను. మరచిపోతాను' అంటే అందరికీ అర్థమైపో తుంది. తనకే ఆ మాటలు అర్థంలేనివయ్యాయి. 'క్షమిస్తాను' అంటే క్షమించేస్తుందా మనసు? 'మరచిపోతాను' అంటే మరచి పోతుందా? మనస్సు అంతగా మన చేతుల్లోవుందా? అనుభవంలోంచి మాట పుట్టాలిగాని మాట అనుభవాన్ని సృష్టించలేదు. నిజాన్ని మనిషి ఎంతదూరం వచ్చాడు!

ఇంతకూ శేఖరం యిదంతా 'ఒక్కసారి జ్ఞాపకం చెయ్యి' అంటున్నాడా లేక 'గతాన్ని మరచిపో' అంటున్నాడా? ఇంత చిన్న విషయంలో కూడా స్పష్టతలేదు. ప్రతివాళ్ళూ లాభం పొందుదామన్న ప్రయత్నాలే!

"ఆ పాతవిషయాలకు యిప్పటివాళ్ళకీ కోపం పెట్టుకోకండి ఎంత హామీ ఉంచుకుంటున్నారా?.. డాక్టర్ సీత వస్తే రు కదా నా డ్యూటీ అయిపోయింది. నేనూ మనిషినే. నలభై దగ్గర పడుతున్న మనిషిని. నాకు ఎన్నో లిమిటేషన్స్ వున్నై" అని స్వరంలో విసుగు, కోపం తొంగిచూశాయి.

"నిజమే యిప్పుడు మీరు వార్ధక్యంలో వసుంధ గైనకాల జిస్ట్... ఇప్పుడు నా అవసరం మీకు లేదు. కాని మీ అవసరం నాకుంది. మీరు ఏమైనా మాట్లాడకండి..."

'సీత' 'మీరు'గా మారటం ఆమెకు నవ్వు తెప్పించింది.

"మీకు అర్థం చేసుకునే శక్తి ఎప్పుడూ తక్కువే. శేఖరం మీకు హెచ్చరికలూ, అవసరాలూ అర్థం అవుతాయి. మనుష్యులు అర్థంకారు" పొడిగా అని బయటికి నడిచింది సీత.

చాలీచాల్లగా ఏ భావం చూపకుండా నిర్మలవున్న శ్యామల ఆమె వెనుకనే వెళ్ళింది.

'మనుష్యుల్ని మనుష్యులుగా చూడలేని బలహీనత నాలోవుందా? గతం నన్ను బంధించిందా? మనిషిగా స్పందించేశక్తి నాలో లోపించిందా? నేను కేవలం డ్యూటీకి లొంగిపోయానా?' సీతకు సందేహం కలిగింది.

బయట అంబాసిడర్ కారు దగ్గర నిర్మలవున్న సీతకోసం


*A Never-Ending Monthly Income*

**DOUBLY ASSURED**

**NIRANTARA DEPOSIT SCHEME**

LIC and CANARA BANK join hands
Nirantara Deposit Scheme offers
Life Insurance cover also at no extra cost

For details contact your nearest branch of Canara Bank

**CANARA BANK**

(Wholly owned by Government of India)

*H.O.:* **BANGALORE**

**Serving to Grow: Growing to Serve**

చిక్కి మొహం వేసుకుని చూస్తోంది. అంతా శరీరం పాలిక. భయం దిగులు మూర్తీభవించినట్లుగా వున్నది. ఆ పిల్ల మొహంలో అవ్యక్తమైన భయాందోళనలు. నీలవేణి పాపవైపు నడిచింది.

"మీరు చాల అలసిపోయి వున్నారు" మరో వెడద నెత్తికెత్తుకోవద్దన్నట్లు హెచ్చరించింది శ్యామల. ఈ నాలుగు నెలల్లోనే నీలవేణి సామర్థ్యం, మంచితనం అందరి గౌరవానికీ పాత్రమైంది.

"ఆ పాపను చూడు...పాపం" అంటూ పాపచుట్టూ చెయ్యివేసి దగ్గరకు తీసుకుంది. "అమ్మలేదని భయంగా వుందామ్మా? ఫరవాలేదులే, మీ అమ్మ తొందరగా వచ్చేస్తుంది...ఏం చదువుతున్నావ్ "

"థర్డ్ స్టాండర్డ్"

రాజశేఖరం నవ్వుతూ వచ్చారు. అతని ముఖంలో ప్రశ్న, సందిగ్ధత మాయమైపోయాయి.

" మాధవీ. రాణి..." అన్నాడు.

"సరే. ఆమె నొక్కసారి చూచివెళ్తాను, పదండి" అన్నది నీలవేణి.

కమల పచ్చగా, బొద్దుగా బాగానేవుంది. నిండుగర్భిణికుండే హుందాతనం ఆమెకు మరింత నిండుదనాన్నిస్తోంది. అయినా బాధతో, అలసటతో మొహం దీనంగా వుంది.

'ఈమె లక్ష రూపాయలతో ముక్కూ మొహం ఎరగని మనిషిని సంతోషాన్ని కొనుక్కుంది. ఆమె డబ్బుముందు నా స్నేహం, అభిమానం కొరగాకుండా పోయాయి' అనుకుంది నీలవేణి.

"డాక్టర్ నీలవేణి... కమల" శేఖరం పరిచయం చేశాడు. కమల ప్రశ్నార్థకంగా భర్తనుచూస్తూ "మీతో చదువుకున్నారని చెప్పారే, ఆవిడేనా ?" అన్నది.

తనగురించి ఏమేమో కోసేశాడన్నమాట! అనుకుంది నీలవేణి.

కమల చూపుల్లో గర్వం, తిరస్కారం, కించిత్ అసూయ... మొహంలో యిదివరకటి దైన్యం పోయింది.

నీలవేణికి కోపమూ నవ్వూకూడా వచ్చాయి. ఆమెను చూస్తే ...నేనువెళ్ళగానే 'ఈ ఆపరేషన్‌లో నాకేమైనా అయితే ఆవిడ్ని మాత్రం చేసుకోవద్దు' అనో, 'నేను ఎలాగూ వుండను, తర్వాత ఆవిడ్ని చేసుకోండి' అనో ఏదో ఒక ఒట్టేయించుకుంటుంది ... జీవంలేని మాటల్లో చిక్కుబడిపోయిన మనుషులు. ఊహాలోకపు మురికి గుంటల్లో దొర్లే పందులు. డబ్బు పిచ్చిలో మానవత్వాన్ని పారవేసుకున్న బుద్ధిహీనులు ...

కమలను పరీక్షచేసిన నీలవేణి శ్యామలతో "డాక్టర్ సీతను పిలిపించు. థియేటర్ రెడీ చెయ్యమను. నేను యింకో గంటలో వస్తాను" అన్నది.

నీలవేణివెంట బయటకు వెళ్ళాడు శేఖరం. "నీవు నాకు చేస్తున్న సహాయానికి చాలా కృతజ్ఞుణ్ణి, నీలా. నీ స్వభావం నాకు తెలియదా! నీవంటి రత్నాన్ని ఎలా జారవిడుచుకున్నానో నాకు అర్థం కావటంలేదు..." అన్నాడు మెల్లగా, ఆర్ద్రంగా.

నీలవేణి జాలిగా నవ్వింది "మీలాటివాళ్ళు ఎప్పుడూ రత్నాల్ని జారవిడుచుకుంటూనే వుంటారు- అప్పుడూ, యిప్పుడూ, ఎప్పుడూ! మీకు అర్థంకాని విషయాలు చాలావున్నై, శేఖరంగారూ. అందులో మొదటిది నేను మీకు సహాయం చెయ్యటంలేదు ' అన్నది. నేను మనిషిని. మనిషిగా నాకు తోచింది చేసుకుంటూ పోతాను. అంతే" ఆపేసి వెళ్ళిపోయింది.

పదిహేనేళ్ళనుంచీ ఆమెను అనుసరిస్తూ వచ్చిన విషాదరేఖ ఆ జాలిలో కరిగి మాయమైపోయింది.

